## 113. సూరహ్ అల్-ఫలఖ్

سُورَةُ الفَلَقِ

అల్-ఫలఖ్: The Day Break, 'సుబ్'హున్, ఉదయం, ప్రభాతం, వేకువజాము, తెల్ల వారుజాము అరుణోదయం. ఇది మొదటి మక్కా కాలపు సూరహ్. ఈ సూరహ్(113) మరియు దీని తరువాత సూరహ్ అన్-నాస్(114)ల యొక్క ఘనతలు ఎన్నో 'హదీస్'లలో పేర్కొనబడ్డాయి. దైవప్రవక్త ('స'అస) అన్నారు: ''ఈ రాత్రి నాపై కొన్ని ఆయతులు అవతరింపజేయబడ్డాయి. ఇటువంటి వాటిని నేను ఎన్నడూ చూడలేదు.'' ఆ తరువాత అతను ఈ రెండు సూరాహ్‌లు పఠించారు ('స. ముస్లిం, తిర్మి'జీ'). దైవప్రవక్త ('స'అస) మానవుల మరియు జిన్నాతుల దిష్టినుండి శరణుకోరేవారు. ఈ రెండు సూరాహ్‌లు అవతరింపజేయబడిన తరువాత అతను వీటిని నిత్యం చదివేవారు, (తిర్మి'జీ', అల్బానీ - ప్రమాణీకం నం.2150). 'ఆయి'షహ్ (ర. 'అన్హా) కథనం: అతనికి ఏదైనా కష్టం కలిగితే, ము'ఔజ'తేన్ (అల్-ఫలఖ్, అన్-నాస్) సూరాహ్‌లు చదివి తమ దేహంపై ఊదుకునే వారు. అతని కష్టం అధికమైతే నేను ఈ సూరాహ్‌లు చదివి నా చేతులను అతని శరీరం మీద పోనిచ్చే దానిని. (బు'ఖారీ, ముస్లిం). ఇందులో **5 ఆయతులు** ఉన్నాయి.

దైవప్రవక్త ('స'అస)కు చేతబడి చేసినప్పుడు జిబ్రీల్ ('అ.స.) వచ్చి అతనితో ఈ రెండు సూరాహ్‌లు చదవమన్నారు. దానితో, ఆ చేతబడి ప్రభావం దూరమయ్యింది ('స.బు'ఖారీ, ముస్లిం). దైవప్రవక్త ('స'అస) ప్రతి రోజూ రాత్రి నిద్రపోక ముందు సూ. అల్-ఇ'ఖ్లాస్ (112) మరియు ఈ రెండు సూరాహ్‌లు చదివి తమ అరచేతులపై ఊది, వాటితో పూర్తి శరీరం మీద పూసుకునేవారు. మొదట నెత్తి, తరువాత ముఖం, ఆ తరువాత శరీరమంతా. ('స'హీ'హ్ బు'ఖారీ).

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

**అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో**

قُلْ أَعُوذُ بِرَبِّ الْفَلَقِ ۝١

**1.** ఇలా అను: ''నేను ఉదయకాలపు ప్రభువు అయిన (అల్లాహ్) శరణు వేడుకుంటున్నాను.

مِن شَرِّ مَا خَلَقَ ۝٢

**2.** ''ఆయన సృష్టించిన ప్రతిదాని కీడు నుండి;[1]

وَمِن شَرِّ غَاسِقٍ إِذَا وَقَبَ ۝٣

**3.** ''మరియు చిమ్మచీకటి కీడునుండి, ఎప్పుడైతే అది క్రమ్ముకుంటుందో![2]

---

**1**. ఇక్కడ ప్రతి రకపు కీడునుండి శరణు కోరబడుతోంది. షైతానులనుండి, నరకం నుండి మరియు మానవునికి హాని కలిగించే ప్రతిదాని నుండి.

**2**. ఎందుకంటే చీకటిలోనే హానికరమైన జంతువులు, పాములు, తేళ్ళు బయటికి వస్తాయి. నేరస్థులు రాత్రిలోనే నేరాలుచేస్తారు. ఇక్కడఈ విధమైన అన్ని కీడులనుండి శరణు కోరబడుతోంది.

وَمِنۡ شَرِّ النَّفّٰثٰتِ فِى الۡعُقَدِۙ‏ ﴿۴﴾

4. "మరియు ముడుల మీద మంత్రించి ఊదే వారి కీడు నుండి;[1]

وَمِنۡ شَرِّ حَاسِدٍ اِذَا حَسَدَ ﴿۵﴾

5. "మరియు అసూయపరుడి కీడునుండి, ఎప్పుడైతే అతడు అసూయపడతాడో!"[2]

## 114. సూరహ్ అన్-నాస్

سُوۡرَةُ النَّاس

అన్-నాస్: Mankind, మానవులు, జనులు. సూరహ్ అల్-ఫలఖ్ (113)తో పాటు, ఈ సూరహ్ మక్కాలో అవతరింపజేయబడింది. మానవుని హృదయంలో ఉండే కీడునుండి మరియు ఇతరుల హృదయాలలో ఉండే కీడునుండి శరణుకోరుకోమని ప్రబోధించబడింది. దీని ఘనత ఇంతకు ముందు సూరహ్‌లో పేర్కొనబడింది. ఒకసారి దైవప్రవక్త ('స'అస) నమా'జ్ చేస్తూ ఉండగా అతనికి తేలు కుట్టింది. నమా'జ్ పూర్తి చేసిన తరువాత అతను నీటిలో ఉప్పు కలిపి గాయం మీద పూస్తూ అల్-కాఫిరూన్ (109), అల్-ఇ'ఖ్లా'స్ (112) మరియు అన్-నాస్ (114) సూరాహ్‌లు చదివారు. (ముజమ్మ'అ అ'జ్జవాయి'ద్, 5/111). ఇందులో **6 ఆయతులు** ఉన్నాయి.

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

**అనంత కరుణామయుడు అపార కరుణాప్రదాత అయిన అల్లాహ్ పేరుతో**

قُلۡ اَعُوۡذُ بِرَبِّ النَّاسِۙ‏ ﴿۱﴾

1. ఇలా అను: "నేను మానవుల ప్రభువు (అల్లాహ్)ను శరణుకై వేడుకుంటున్నాను![3]

مَلِكِ النَّاسِۙ‏ ﴿۲﴾

2. "మానవుల సార్వభౌముడు![4]

اِلٰهِ النَّاسِۙ‏ ﴿۳﴾

3. "మానవుల ఆరాధ్య దైవం (అయిన అల్లాహ్ యొక్క శరణు)!

مِنۡ شَرِّ الۡوَسۡوَاسِ ۙ الۡخَـنَّاسِ ﴿۴﴾

4. "కలతలు రేకెత్తించి తొలగిపోయేవాని కీడు నుండి;

1. అన్-నఫ్ఫాసా'తి: అంటే ముడుల మీద మంత్రించి ఊదేవారి కీడు నుండి.
2. 'హాసిదిన్: అసూయపడే వాడి కీడునుండి కూడా శరణుకోరబడుతోంది.
3. రబ్బున్: పర్‌వర్‌దిగార్ (ఉర్దూలో), పోషకుడు, చాలా మట్టుకు తెలుగు అనువాదాలలో ఈ పదానికి ప్రభువు అని అనువాదం చేశారు. మానవుడు తన తల్లి గర్భంలో ఉన్నప్పటి నుండి వానిని సరిదిద్ది పోషిస్తాడు. మరియు అతని అంతిమ ఘడియ వరకు పోషిస్తాడు. కేవలం మానవుడే కాక సమస్త సృష్టికి కూడా పోషకుడు ఆయనే!
4. ఇటువంటి పోషకుడే వారి సార్వభౌముడు.